క్లుప్తంగా

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

ఆత్మకూరు : గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ క్రాంతికుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో ఎస్సై రాజేష్‌రెడ్డితో కలిసి బెల్టుషాపులపై సోమవారం దాడులు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన గౌని రమేష్ కిరాణంలో రూ.30 వేల విలువ చేసే మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ప్రతిఒక్కరూ ఎన్నికల నియామవళిని పాటించాలన్నారు.

శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



ఎల్కతుర్తి : మండలంలోని దామెర గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆరెకుల సంఘం నాయకులు సోమవారం భూమిపూజ నిర్వహించారు. విగ్రహం ఏర్పాటుకు భూమి దానం చేసిన మోరె రవి, మోరె బాపురావుకు ఆ సంఘం గ్రామ అధ్యక్షుడు ఇరువాల మల్లయ్య కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంబీర్ శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, కరట్లపల్లి నగేష్, వరికెల కృష్ణ, శ్రీనివాస్, దామోదర్, రాజు, భూపతి, చల్లా రవీందర్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, భాస్కర్, చంద్రమౌళి, ప్రభాకర్, శ్రీకాంత్, సమ్మయ్య పాల్గొన్నారు.

సన్మానం



ఐనవోలు : మండలంలోని ఉడుతగూడెం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి ఉద్యోగ విరమణ పొందారు. కాగా సోమవారం హెచ్‌ఎం చుంచుకాల లింగారావు ఆధ్వర్యంలో సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, శ్రీహర్షుడు, శ్రీనివాసరాజు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, రవీందర్, బ్రహ్మచారి, చంద్రమోహన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సుమలత, మాజీ సర్పంచ్ ఆరోగ్యం ఉమాదేవి–జలంధర్‌రాజ్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

కోటగుళ్లను సందర్శించిన విద్యార్థులు



పరకాల : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం గణపురం మండలంలోని కోటగుళ్లను సందర్శించారు. రేగొండ ఎంపీడీఓ కార్యాలయ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లారు. కాకతీయుల కాలంలో నిర్మించిన కాకతీయుల శిల్పకల ప్రాముఖ్యతను డాక్టర్ ఎల్. ఇందిరాదేవి విద్యార్థులకు వివరించారు.

చలివేంద్రం ప్రారంభం



కమలాపూర్ : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో త్రినేత్ర వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదిచరణ్, అజయ్‌కుమార్, అరుణ్, దిలీప్, దినేష్, కల్యాణ్, నాగరాజు, నిఖిల్, నిత్యానందసాయి, రాజేష్, రంజిత్, సాయికృష్ణ, సాయిరాం, శివతేజ, శ్రీధర్, శ్రీకాంత్, సురేష్, వంశీ, వెంకటరమణ, విజ్ఞాన్, రవిచందర్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



పరకాల : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారులుగా ఎంపీడీఓలు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మల్లక్‌పేట గ్రామపంచాయతీ అధికారి విన్సెంట్‌బాబు బదిలీ కావడంతో ఆయన స్థానంలో పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- డీపీఎం, ఎంపీడీఓ
- ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
- రైతులు వినియోగించుకోవాలని సూచన



దామెర : సింగరాజుపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం దాసు

ఎల్కతుర్తి : రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం తరుపున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు డీపీఎం ప్రకాశ్, ఎంపీడీఓ విజయ్‌కుమార్ అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంతో పాటు దండేపల్లి, సూరారం, బావుపేట గ్రామాల్లో ఐకేపీ, ది.విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏగ్రేడ్ రకానికి రూ.2,203, కామన్ రకానికి రూ.2,183 మద్దతు ధర కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే భీమదేవరపల్లి మండలం ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, ఏఓలు రాజ్‌కుమార్, ఎండీ అబ్బల్‌పాషా, ఏఈఓ కల్యాణీ, కార్యదర్శి తిరుపతి, సీఈఓ తిరుపతి, సీసీ రవీందర్, జనరల్ మేనేజర్ రాంరెడ్డి, ప్రశాంత్, కమలహాసన్, అభిలాష్‌రెడ్డి, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దామెరలో..

దామెర : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, ఐకేపీ డీపీఎం దాసు కోరారు. మండలంలోని సింగరాజుపల్లి సిరి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు మద్దతు ధర కల్పించి ధాన్యం కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ కాపీలతో పాటు సెల్‌ఫోన్ నంబర్‌ను నిర్వాహకులకు అందించాలని సూచించారు. ఎంపీఓ రంగాచారి, ఏపీఎం రూప్సీ, ఏఈఓ శివలీల, సీసీ నగేష్, సిరి గ్రామైక్య సంఘం ప్రతినిధులు శ్రీలత, సుకన్య పాల్గొన్నారు.

నడికూడలో..

నడికూడ : మండల కేంద్రంలో జిల్లా పౌరసరఫరాల శాఖ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల ఏఓ శ్రీనివాస్‌తో కలిసి ఏపీఎం రమాదేవి సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మొదటిరకం ధాన్యానికి రూ.2,203, రెండోరకానికి రూ.2,183 మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



నడికూడ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఓ శ్రీనివాస్, ఏపీఎం రమాదేవి



కమలాపూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ బాబు



ఎల్కతుర్తి : ముల్కనూర్‌లో ధాన్యాన్ని తూకం వేస్తున్న జనరల్ మేనేజర్ రాంరెడ్డి

కమలాపూర్‌లో..

కమలాపూర్ : మండలంలోని రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీఓ గుండె బాబు తెలిపారు. కమలాపూర్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో డీఆర్డీఏ (ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి పలు సూచనలు చేశారు.



ఎల్కతుర్తి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ విజయ్‌కుమార్

ఉపవాస దీక్ష సామాజిక సేవకు ప్రేరణ



మాట్లాడుతున్న యాకూబ్‌పాషా

ధర్మసాగర్ : రంజాన్ ఉపవాస దీక్షలు సామాజిక సేవకు ప్రేరణ కలిగిస్తాయని హనుమకొండ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యాకూబ్‌పాషా అన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాలతో పాటు జిల్లాలోని ఇతర మండలాల్లో పని చేస్తున్న ముస్లిం ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇగ్నైటెడ్ మైండ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ నగరంలో ఇఫ్తార్ ఏర్పాటు చేయగా యాకూబ్‌పాషా పాల్గొని మాట్లాడారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తినకుండా ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఆకలితో అలమటించే పేదవాడి బాధ స్వయంగా తెలుస్తుందని అన్నారు. తద్వారా పేదలకు సాయం చేయాలనే సామాజిక సేవా దృక్పథం కలుగుతుందన్నారు. ఇస్లాంలోని నాల్గో సూత్రమైన జకాత్ సందేశంతో ప్రతిఒక్కరూ సంపాదించిన కొంతలో సమాజ సేవకు ఖర్చు చేయాలని రంజాన్ గుర్తు చేస్తోందన్నారు. అలాగే సెక్యులర్ దేశమైన భారత్‌లో అన్ని మతాల వాళ్లు సామరస్యంతో జీవించే అనాదిగా వస్తున్న సంస్కృతిని ఉపాధ్యాయులు ప్రజలకు వివరించి చైతన్య పరచాలని కోరారు. జిల్లా సహాయ ట్రెజరరీ అధికారి అన్వర్ హుస్సేన్, రావుల శ్రీధర్, సర్వర్, రంజాన్ అశ్రఫ్, హెచ్‌ఎంలు ధర్మప్రకాశ్, మురళి, మనోజ్‌కుమార్, రఘు, జగదీశ్వర్, ఇగ్నైటెడ్ సంస్థ సభ్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, సంపత్, సందీప్, మహేశ్వర్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన

కమలాపూర్ : మండల కేంద్రంలోని టాకీస్ ఏరియాలో గల ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ బాబు సందర్శించి కూలిన ప్రహరీని పరిశీలించారు. పాఠశాలలో నీటి వసతి కోసం సంపు ఏర్పాటు, టాయిలెట్స్‌లో రన్నింగ్ వాటర్ అవసరమని, అందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏఓ లక్ష్మారెడ్డి, మార్కెట్ యార్డు ఇన్‌చార్జ్ కార్యదర్శి రాజా, సూపర్‌వైజర్ యాకయ్య, ఐకేపీ ఏపీఎం నారాయణ, సీసీ మౌనిక, సీఓ శ్రీకాంత్, నిర్వాహకురాలు సంధ్య, హెచ్‌ఎం పవన్‌కుమార్, మార్కెట్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

వసతులు కల్పించండి

సంగెం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కార్మికుల కోసం పని ప్రదేశాల్లో తాగునీటి, నిలువ నీడ, తదితర మౌలిక వసతులు కల్పించాలని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఇస్మాయిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కుంటపల్లి, సంగెం గ్రామాల్లో జరుగుతున్న పనులను ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలోని బృందం సోమవారం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడారు. కూలీలు మండుటెండలోనూ పని చేస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. నిలువ నీడ, తాగునీరు అందించడం లేదన్నారు. రెండు సార్లు హాజరు నమోదు సాకుతో మధ్యాహ్నం 12 గంటల వరకు ఎండలోనే పని చేయిస్తున్నారని చెప్పారు. రెండు నెలల కూలి సైతం పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఉదయం 10 గంటల వరకే పని చేపియాలన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు

- ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజు



మాట్లాడుతున్న రాజు

పరకాల : అవకాశవాద రాజకీయాల కోసం కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలు మాదిగలను మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంద రాజు మండిపడ్డారు. కుటుంబ ప్రయోజనాల కోసం మాదిగల ఆత్మభిమానాన్ని పెత్తందారులకు తాకట్టుపెట్టిన కడియం శ్రీహరిని పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ముఖ్యంగా వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి మాదిగల హక్కులు, ప్రయోజనాలతో పనిలేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియ కావ్య గెలుపునకు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకర్‌మాదిగ, నాయకులు రమేష్, రవిమాదిగ, ప్రశాంత్‌మాదిగ, జయ్‌పాల్, రాజేష్, రఘుమాదిగ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధికి సన్మానం

నర్సంపేట : కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితుడైన తక్కళ్లపల్లి రవీందర్‌రావును ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడారు. రవీందర్‌రావు సుమారు 25 ఏళ్లుగా ప్రజాసేవ చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం అవడం సంతోషకరమన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎల్కతుర్తి : మండలంలోని మెట్టప్రాంతాలైన చింతలపల్లి, దామెర, ఇందిరానగర్, జీల్గుల, జగన్నాథపూర్, వల్బాపూర్ గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి చేతికందిన వరి ఎండిపోయి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సీనియర్ అసిస్టెంట్ నెహ్రూకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుడితాటి చిరంజీవి మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంటలు చివరిదశలో భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీరందకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పంట నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ.25వేలు పరిహారం చెల్లించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కమలాపూర్ : తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అసిస్టెంట్ ప్లానింగ్, స్టాటిస్టికల్ అధికారి కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాది కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు అప్పటి ప్రభుత్వం రూ.10 వేల సాయం అందిస్తామని ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులు, కౌలు రైతులకు రూ.15 వేల చొప్పున రైతుబంధు ఇస్తామని, రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకూ చేయలేదన్నారు. యాసంగి వరి కోతలు ప్రారంభమైన సందర్భంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శోభన్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాయకులు ర్యాకం శ్రీనివాస్, బోగి భిక్షపతి, పంజాల సారయ్య, పెండ్యాల తిరుపతిరెడ్డి, రాంబాబు, కుమారస్వామి, కుమార్ పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మ విగ్రహాలకు జలాభిషేకం



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో గల కంఠమహేశ్వరస్వామి, రేణుకాఎల్లమ్మ తల్లి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గౌడ కులస్తులందరూ నీళ్ల బిందెలతో ఊరేగింపుగా వెళ్లి కంఠమహేశ్వర స్వామికి, రేణుకాఎల్లమ్మ తల్లి విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. మంగళవారం బోనాలు సమర్పించి, మత్తగొలుపుట, మొకుముస్తాదు పూజ, గావు పట్టుట, బలి తదితర కార్యక్రమాలను నిర్వహించి అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు గౌడ కులపెద్దలు పేర్కొన్నారు.

చేయిచేయి కలిపి.. చేయూతనిచ్చి



ఆర్థిక సాయం అందజేస్తున్న ఫొటో, వీడియో గ్రాఫర్లు



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

కమలాపూర్ : సహచరుడి మృతితో దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత కుటుంబాన్ని తోటి స్నేహితులు, పదోతరగతి మిత్రులు వేర్వేరుగా చేయూతనందించి ఆదుకున్నారు. మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ పత్తిపాక శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా బాధిత కుటుంబానికి మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం రూ.1.30 లక్షలు సాయం అందిచగా, 1998–99లో అతనితో కలిసి పదోతరగతి చదువుకున్న (ఆక్స్‌ఫర్డ్) బ్యాచ్‌కు చెందిన స్నేహితులు రూ.70 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను సోమవారం బాధిత కుటుంబానికి అందించారు. అదే విధంగా 1998–99 పదోతరగతి (ప్రభుత్వ పాఠశాల) బ్యాచ్‌కు చెందిన స్నేహితులు రూ.1.20 లక్షలు ఆర్థికసాయం అందించి స్నేహాభావాన్ని చాటుకున్నారు. అలాగే మండలంలోని శంభునిపల్లికి చెందిన 1998–99 బ్యాచ్‌కు చెందిన మోడెం రాజ్‌కుమార్ అనారోగ్యంతో కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అతడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.26 వేలు ఆర్థికసాయం అందించారు. ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 36,500 ఆర్థికసాయం అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు విడపు ప్రతాప్, జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, జమ్మికుంట అధ్యక్షుడు నాగేందర్, కార్యవర్గ సభ్యులు శ్యామ్, కనుకుంట్ల సతీష్, శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు ఆనందరావు, సాంబయ్య, ప్రధానకార్యదర్శి ప్రకాశ్, కోశాధికారి రమేష్, కొలిపాక రాజేందర్, హనుమంతు, కరుణాకర్, ఐలయ్య, రాము, రమేష్, రాజు, కృష్ణ, విష్ణు, రామారావు, సందీప్, ప్రవీణ్, సతీష్, వినయ్, సాయిరాజ్, పులికంటి రాజేందర్, రమేష్‌గౌడ్, ప్రశాంత్, వెంకటేశ్వర్లు, మహేందర్, యుగేందర్, రాజు, అశోక్‌రెడ్డి, అమరేష్, రమేష్, రాజేందర్, శ్రీను, శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించొద్దు

- ఏడీఈ దేవేందర్ నాయక్



ఇనుప తీగలను చూపిస్తున్న ఏడీఈ

నడికూడ : మండలంలోని వినియోగదారులు, రైతులు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించొద్దని ఏడీఈ దేవేందర్ నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చర్లపల్లి, నార్లపూర్, కమలాపూర్ మండలం బత్తినివానిపల్లి గ్రామాలకు వాగు ద్వారా సాగునీరు అందకుండా కంఠాత్మకూర్, ధర్మారం, నడికూడ, ముస్త్యాలపల్లి, చౌటుపర్తి గ్రామాలకు చెందిన రైతులు విద్యుత్ మోటార్లు ఉపయోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. తద్వారా వాగులోని నీరు కింద గ్రామాలకు రావడం లేదనే కారణంగా ఆదివారం రాత్రి చర్లపల్లి, నార్లపూర్, బత్తినివానిపల్లి గ్రామాలకు చెందిన రైతులు కంఠాత్మకూరు, ధర్మారం వద్ద కరెంట్ తీగలపైన ఇనుప తీగలు వేయడంతో సబ్ స్టేషన్‌లో బ్రేక్‌డౌన్ అవుతుందన్నారు. వాగు ద్వారా వచ్చే నీరుకు, విద్యుత్ సరఫరాకు ఎలాంటి సంబంధం లేదని, రైతులు, వినియోగదారులు ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని కోరారు. ఈ విషయంపై దామెర, పరకాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతి లేకుండా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఈ కే.విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



దామెర : మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ కల్పన ఆదేశించారు. ఊరుగొండ నర్సరీని సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల రకాలు, వాటి సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. నిర్ధేశించిన లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండిన మొక్కల స్థానంలో మళ్లీ మొక్కలు నాటాలని వనసేవకులకు సూచించారు. ఆమె వెంట ఏపీఓ శారద, ఫీల్డ్‌అసిస్టెంట్, వనసేవకులు ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆత్మకూరు : మండలంలోని పెద్దాపూర్, లింగమడుగుపల్లి గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పెద్దాపూర్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఐనవోలు : మండలంలోని గర్మిళ్లపల్లి, ఉడుతగూడెం 11 కేవీ అగ్రికల్చర్ ఫీడర్ల పరిధిలో లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం సాయంత్రం 4.00 గంటల నుంచి 6.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఇన్‌చార్జ్ ఏఈ శివకుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. గర్మిళ్లపల్లి, ఉదయం 7 గంట నుంచి 9 గంటల వరకు, ఉడుతగూడెం సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

దామెర : నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ గుర్రం రమేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దామెర సబ్‌స్టేషన్ పరిధిలోని సింగరాజుపల్లి, ఒగ్లాపూర్ 11 కేవీ విద్యుత్‌లైన్ల మరమ్మతు, చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు, అలాగే ల్యాదెళ్ల, సింగరాజుపల్లి, వెంకటాపూర్, ఒగ్లాపూర్, దమ్మన్నపేట, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లి గ్రామాల్లో సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వేలేరులో త్రీఫేజ్‌కు..

వేలేరు : స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు త్రీఫేజ్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కుమారస్వామి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగిల్ ఫేజ్ విద్యుత్ సరాఫరా ఉంటుందని తెలిపారు.

ధర్మసాగర్ : మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఎన్పీడీసీఎల్ హనుమకొండ రూరల్ ఏడీఈ దానయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతో పాటు ధర్మపురం, మల్లక్‌పల్లి గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, రాయిగూడెం, కాశగూడెం, ముప్పారం, దేవునూరులో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

పరకాల : మండలంలోని నాగారం సబ్‌స్టేషన్ 11కేవీ పైడిపల్లి ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ సత్యనారాయణ సోమవారం ప్రకటనలో తెలిపారు. అలాగే కామారెడ్డిపల్లి 11కేవీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు.